శ్రీశర్వార్చన మంత్రార్ణవము

1301
———
10,031

సైద్ధాంతగ్రంథాలు

పీఠిక.

అయ్యా! ఆశీర్వచనమనఁగా శుభవచనమనియర్థము. మన దేశమున బ్రాహ్మ
ణోత్తములు ఆయుర్దాయము ఆరోగ్యము ధనము సంతానము మొదల
గు శుభఫలములను కోరుచు ఇంద్రుఁడు సూర్యుఁడు అగ్ని మొదలగు దేవ
తలను ప్రార్థించునట్టి శ్రుతులను (పనసలు) చదువుచు నాశీర్వచింపు
చున్నారు. మఱియు నట్టి శ్రుతులందు క్రమము జట ఘనము మొదలగు లక్ష
ణప్రోక్తపాఠవిశేషములచే శ్రవణానందమగునట్లు నుచ్చరింపఁబడుచు
న్నవి. తరుచుగ మనవారు వాడుక చేయుచున్న శ్రుతులకర్థము దెలిసికొ
నుట యావశ్యకమని యీ చిన్న పుస్తకమును వ్రాసినాఁడను. సాధ్యమగు
నంతవఱకు ముఖ్యాభిప్రాయమును సంగ్రహించి ప్రాచీనభాష్యానుసారము
గ చెప్పఁబడెను రెండుమూఁడు పదముల ననేకపర్యాయములుచ్చరింపవల

సినజటఘన మొదలగు పాఠ భేదములకు ప్రతిపదార్థము వ్రాసిననోపిచ్చి వాని సంభాషణమువలె నుండునని మూలమునకే టీక వ్రాయఁబడినది గ్రంథమందు ప్రమాదములున్నచో పండితులు మన్నింపఁ బ్రార్థితులు.

లక్ష్మీనరసుపేట }
గంజాంజిల్లా }

ఇట్లు,
పారనంది సర్వేశ్వరశాస్త్రి.



శ్రీరామాయనమః.

ఆశీర్వచనమంత్రాష్టకము.



శ్లో॥ ఇందీవరాభం శ్రీరామం ... సుందరవక్త్రకం । ఇందిరాచిత్తకమలం ... రామానుజం ॥

ఋక్ సంహిత (2-2-22)

ఓం॥ ఇంద్ర శ్రేష్ఠాని ద్రవిణాని ధేహి చిత్తిం దక్షస్య సుభగత్వమస్మే । పోషం రయీణామరిష్టిం తనూనాం స్వాద్మానం వాచస్సుదినత్వమహ్నాం ॥

టీ॥ హే ఇంద్ర! ఓయింద్రుడా! (నీవు) శ్రేష్ఠాని=ఉత్తమములైన, ద్రవిణాని=సువర్ణరత్నాది ధనములను అస్మే=మాకొఱకు, ధేహి=ఉంచుము(మాయందు-ఉంచవలయును

ణములుకేని స్థానమును, భజన్తే=సేవింపుచున్నారు, మరియుఁ స్త్రీవారలు ఆ దుః - దీర్ఘాయుర్దాయమును, ప్రతిదినమే=పొందుచున్నారు.

ఋ (10 1.3)

4 భద్రో భద్రయా సచమాన ఆగాత్స్వసారం జారో అభ్యేతి పశ్చాత్ । సుప్రకేతైర్ద్యుభిరగ్నిర్వితిష్ఠన్రుశద్భిర్వర్ణైరభి రామమస్థాత్ ॥

టీ॥ భద్రః=శుభకరుఁడగునట్టి యు, భద్రయా=కాంతిచేత [illegible] సేవింపఁబడుచున్న స్త్రీయు. అగ్నిః=అగ్నిహోత్రుఁడు, ఆగాత్=గార్హపత్యాగ్నినుండి, యాగాగ్నిస్థానమును గూర్చివచ్చుచున్నాడనుట. పశ్చాత్=పిదప, జారః=శత్రుతుల్యముఁ జేయునట్టి, యాయగ్ని దేవుఁడు, స్వసారం=స్వతంత్రగమనముగల, యామ్యకాలమును అభ్యేతి=ఎదురుగానిపొందుచున్నాడు, సుప్రకేతైః=మంచిప్రజ్ఞానముగల, ద్యుభిః=తేజస్సులతో, వితిష్ఠన్=కూడుకొన్నయగ్ని, రుశద్భిః=శ్వేతవర్ణముగల, వర్ణైః=తెల్లనితేజస్సులచేతను, రామం=కృష్ణవర్ణముగల రాత్రియాదైన [illegible] అభ్యస్థాత్ = ఉండినదనుట.

(చేబుర్కు-... నిర్ణయింపబడియున్నాను. ఇదిమిగుల ప్రాచీనమనుటకును ...పేరక పోయినను ఆధునికపండితులచే పఠింపబడుచున్నది. దీనికి నిరుక్తమువలె చదువుచున్న ప్రక్షిప్తగ్రంథము నీదిగువవ్రాయుచున్నాను. యాస్కాచార్యులవారిచే నిరుక్తశాస్త్రమున చెప్పుటను నిది నిర్వచింపబడియుండలేదు.

ప్రక్షిప్తనిరుక్తము.

భద్రో రామభద్రో భద్రయా మంగళరూపయా సీతయా సహ వానరస్య పద్యమానస సమంతాదాగాత్య తుష్టి యోగవశాదరణ్యమ గాఞ్జారః పరదారహర్తా రావణ స్స్వనగరమాత్మనఘ్నాప్రజ్యాం జగన్మాతరం సీతాం పశ్చాదశ్వత్థారణ్యాగమనానంతరం సేతుబంధసద్వారా రావణే హతే సీతాయాం చాగ్నిప్రవిష్టాయాం విశ్వాసార్థమగ్నిస్తాం గృహీత్వా గాం మం రాఘవమభ్యాభిముఖ్యేనత్తాం శుద్ధేత్యభినివేదితవాన్।

తతస్సప్రకీర్ణైస్సకలాభిహారిభిస్స్వైభిః కాన్తివిశేషైరుశద్భిః కమనీయాభిర్వర్ణాకారాదివిశేషైర్విభూషితైర్విశేషైణామ్త్రితవాన్॥ ఇందు రామాయణకథ సూచింపఁబడుచున్నది.

యజుర్వేద సంహిత.

(1 కాండము 3 ప్రపాఠకము 14 అనువాకము.)

5 ఓం ఆయుర్దా అగ్నే హవిషో జుషాణో ఘృతప్రతీకో ఘృతయోనిరేధి। ఘృతంపీత్వా మధుచారుగవ్యం పితేవపుత్రమభిరక్షతాదిమం॥

టీ॥ హేఅగ్నే=ఓయగ్నిహోత్రుఁడా! (నీవు) ఆయుర్దాః=యజమానుని కాయుర్దాయము నిచ్చువాడవు, ఏధి=కమ్ము, హవిషో జుషాణః=పురోడాశమును సేవింపుచున్నట్టియు, ఘృతప్రతీకః=ఘృతయోనిః= యజ్ఞములయందు ప్రయాజానూయాజ అవంతరోపచారణ లక్షణకములగు యాగాద్యంగములయందు ఘృతముచే హోమము చేయఁబడుచుండినట్టియు (ఘృ... నీవు) మధు=మధురమైనట్టిదియు, చారు=నిర్మలమైన, గవ్యం=ఘృ

తం= గోఘృతమును, పీత్వా=పానముచేసి, పితా=తండ్రి, ప్రగ్రమిత్ర= కుమారునివలె, ఇమం= ఈయజమానుని, అభిరక్షతాత్ = సంరక్షించుము.

సంహిత 2 కాండము 4 ప్రపాఠకము 11 అనువాకము.

6 నవోనవో భవతి జాయమానోహ్నాం కేతురుషసామేత్యగ్రే ।
భాగం దేవేభ్యో విదధాత్యాయన్ ప్రచంద్రమాస్తిరతి దీర్ఘమాయుః॥

టీ॥ చంద్రమాః=చంద్రుడు, జాయమానః= ప్రతిదినమునుదయించుచు, నవోనవో భవతి=శుక్లపక్షమున దినమునకొక కళచొప్పున వృద్ధినొందుటచేతను, కృష్ణపక్షమునందు (తగ్గుచున్నను) క్రొత్తవాడగుచున్నాడు, చంద్రునివలె సూర్యుడును దక్షిణోత్తరాయణగతులచే నూతనుడగుచున్నాడు, అట్టిసూర్యుడు, అహ్నాం కేతుః=పగటికాలములకు చిహ్నము (సూర్యోదయమైనచో పగటికాలమువ్యవహరింపబడునుగానపగటికి సూర్యుడుగుర్తు) మఱియు, ఉషసాం=ప్రాతఃకాలములయొక్క, అగ్రే=ప్రారంభసమయంబున, ఏతి=పూర్వదిక్కునుదయమునొందుచున్నాడు. దేవేభ్యః-దేవతలకొఱకు, భాగం=పగటికాలమున జేయదగిన హోమసంబంధమైన హవిర్భాగములను, విదధాతి=చేయుచున్నా

కు. అతంసు, ఇహ-ఇప్పుడు, ఆయుః=వయస్సు, దీర్ఘమాయుః ప్రతిరతి దీర్ఘాయుర్దా యము నిచ్చుగాక.

సంహిత 4 కాండము 1 ప్రపాఠకము 7 అనువాకము.

7 బృహస్పతే సవితర్బోధయైనగ్ం సగ్ంశితంచిత్సంతరాగ్ం సగ్ంశిశాధి। వర్ధయైనం మహతే సౌభగాయ విశ్వ ఏన మనుమదంతు దేవాః॥

టీ. బృహస్పతే! ఓ దేవగురువైనట్టి బృహస్పతీ! హే సవితః ప్రేరణచేయునట్టి ఓ సూర్యుఁడా; ఏనం = ఈ యజమానుని, బోధయ = శాస్త్రములయందు బుద్ధిమంతునిఁ జేయుము. సంశితంచిత్ = ఇదివఱకే యజమానుఁడు బుద్ధి శాలియు గ్రంథములవాఁడైనను (అట్టివానిని) సంతరాం సంశిశాధి = తిన్నగా నిపుడు మిక్కిలి శిక్షితునిగాఁ జేయుము. ఏనం=వీనిని, మహతే సౌభగాయ=గొప్ప సౌభాగ్యముకొఱకు వర్ధయ = వృద్ధినొందింపుము, విశ్వేదేవాః = దేవతలందఱు, ఏనం=వీనిని, అనుమదంతు = ఈతఁడు మంచివాఁడని సంతోషించుదురుగాక.

సంహిత 1 కాండము 4 ప్రపాఠకము 44 అనువాకము.

8 ధాతా రాతి స్సవి తేదం జుషన్తాం ప్రజాపతిర్నిధిపతిర్నో అగ్నిః।
త్వష్టా విష్ణుః ప్రజయా సగ్ం రరాణో యజమానాయ ద్రవిణం దధాతు॥

టీ॥ రాతిః=ధనమునిచ్చు స్వభావముగల, ధాతా=ధాతయను దేవుడున్ను, నిధిపతిః= పద్మము, శంఖము, మొదలగు నవ నిధులకు ప్రభువైన, ప్రజాపతిః=బ్రహ్మదేవుడును, (ఇచ్చట ధాతృప్రజాపతి శబ్దములు బ్రహ్మభేదరూపములు) సవితా=సూర్యుడున్ను, అగ్నిః= అగ్నిహోత్రుడున్ను, త్వష్టా=త్వష్టృదేవుడున్ను, విష్ణుః= శ్రీమహావిష్ణువున్నూ, ఇయ్యునవి (యావ్వరు దేవగణమున్న దేవగణము) ప్రజయా=యజమానుని సంతానముతో, సంరరాణః= దేన్నగా క్రీడింపుచు 'జాతావేకవచనం) యజమానాయ = యజమానునికొఱకు, ద్రవిణం= ధనమును, దధాతు=పోషింపుగాక.

సంహిత 1 కాండము 1 ప్రపాఠకము 10 అనువాకము.

9 ఆశానానాసౌమనసం ప్రజాగ్ం సౌభాగ్యం తనూమ్। అగ్నేరనువ్రతా భూత్వా సంనహ్యే సుకృతాయకమ్॥

ఆశీర్వచన మంత్రార్థము.

(ఈ మంత్రమునందు ఆశీర్వచన యోగ్యమగునర్థము గనుపడు చున్నను మనవారు పఠింపుచున్నందున వ్రాయబడినది)

సంహిత 4 కాండము 2 ప్రపాఠకము 6 అనువాకము

12 ఓషధయస్సంవదన్తే సోమేనసహరాజ్ఞా యస్మై కృణోతి బ్రాహ్మణస్తగ్ంరాజన్ పారయామసి ॥

టీ॥ ఓషధయః-ఓషధులయందు దేవతలు (తినదగు బ్రతుకగు) సోమేనరాజ్ఞా సహ-చంద్రునితో, సంవదన్తే- పలుకుచున్నవి, ఎట్టినిన యస్మై-ఏకోరికకొఱకు, బ్రాహ్మణః-బ్రాహ్మణుడు, కృణోతి-మాయొక్కమూలము అకులు-ఫలములు మొదలగువానిచే వైద్యమును చేయుచున్నాడో, తం-అకోరిక, రాజన్-ఓషధీపతీ! పారయామసి-మేము రోగమునుండి తరింపజేసి రక్షింపుచున్నాము అని ("సోమఓషధీనామధిపతిని" అను శ్రుతివలన చంద్రుండోషధులకు యజమానుడని తెలియుచున్నది.

—అశీర్వచనమహాదాశీర్వచనమ్.—

సంహిత 3 కాండము 3 ప్రపాఠకము 1. అనువాకము.

13 అగ్నే తేజస్విన్ తేజస్వీత్వం దేవేషు భూయాస్తేజస్వంతం మామాయుష్మంతం వర్చస్వంతం మనుష్యేషు కురు దీక్షాయై చత్వా తపసశ్చ తేజసే జుహోమి తేజోవిదసి తేజో మామాహాసీన్మాహం తేజో హాసిషం మామాం తేజో హాసీత్ ॥

టీ॥ తేజస్విన్ = తేజస్సుగల, అగ్నే = ఓ యగ్నిహోత్రుడా; త్వం = నీవు, దేవేషు = దేవతలయందున (దేవతలందరిలో) తేజస్వీ = తేజస్సుగలవాడవు భూయాః = కమ్ము, మనుష్యేషు = మనుష్యులయందు (మనుష్యులందరిలో) మాం = నన్ను, ఆయుష్మంతం = ఆయుర్దాయముకలవానినిగాను, తేజస్వంతం = కాంతిగలవానినిగాను, వర్చస్వంతం = బలముకలవానినిగాను, కురు = చేయుము, దీక్షాయైచ = దీక్షయొక్కయు, (షష్ఠ్యర్థే చతుర్థీ) తపసశ్చ = తపస్సుయొక్కయు, తేజసే = తేజస్సుకొఱకు, త్వా = నిన్ను గూర్చి, జుహోమి = హోమము చేయుచున్నాను (అగ్నిహోత్రుడా; నీవు) తేజోవిదసి = తేజస్సెరింగినవాడవైతివి.

తే॥=తేజస్సు, మాం=నన్ను మా హాసీత్ = నీయనుగ్రహముకలన, విడచిపెట్టక పోవుగాక,
మాం నాం తేజో హాసిషం= నేనును తేజస్సును విడువను, మాం=నన్నును, తేజః= తేజస్సుమా
హాసీత్=ఎట్లయిన విడువక పోవుగాక.

॥ ఇంద్రౌజస్వి న్నోజస్వీత్వం దేవేషుభూయాః ఓజస్వంతం
మామాయుష్మంతం వర్చస్వంతం మనుష్యేషుకురు బ్రహ్మణశ్చత్వా
క్షత్రస్యచౌజసే జుహోమ్యోజో విదస్యోజో మామాంహాసీన్మాహమో
జో హాసిషం మామామోజో హాసీత్ ॥

టీ॥ ఓజస్విక్ - బలముగలవాడవు- ఓయింద్ర దా! త్వం- నీవు, దేవేషు- దేవతల
యందు, ఓజస్వీ- బలశాలివి, భూయాః- కమ్ము, మనుష్యేషు- మనుష్యులయందు, మాం-
నన్నును, ఓజస్వంతం- బలశాలిని గాను, ఆయుష్మంతం- ఆయురారోగ్యము కలవానిని గాను
వర్చస్వంతం- వర్చస్సుగలవానిని గాను, కురు- చేయుము, బ్రాహ్మణశ్చ- బ్రాహ్మణజా
తియొక్కయు, క్షత్రస్యచ- క్షత్రియజాతియొక్కయు, ఓజసే- బలముకొరకు, త్వా- నిన్ను
గూర్చి, జుహోమి- హోమముచేయుచున్నాను ఓయింద్రా! నీవు ఓజో విదసి= బలము

గెరింగిన వాడవై తివి, ఓజః = బలము, మా = నన్నును, మాహాసీత్ = విడువక పోవుగాక, అహం = నేను, ఓజః = బలమును, మహాసిషం = విడువను, ఓజః = బలము, మాం = నన్నును, మాహాసీత్ = ఎట్లయిన విడువక పోవుగాక.

,, సూర్యభ్రాజస్విన్ భ్రాజస్వీత్వం దేవేషు భూయా భ్రాజస్వంతం మామాయుష్మంతం వర్చస్వంతం మనుష్యేషుకురు వాయోశ్చత్వా పాంచభ్రాజసేజుహోమి సువర్విదసిసువర్మా మాహాసీన్మాహాగ్ం సువహాఽసిషం మామాగ్ం సువహాఽసీత్ ॥

టీ॥ భ్రాజస్విన్ = దీప్తి (వెల్తురు)గల, సూర్య = ఓసూర్యుఁడా! త్వం = నీవు దేవేషు = దేవతలయందు, భ్రాజస్వీ = దీప్తిగలవాడవు, భూయాః = కమ్ము, మనుష్యేషు = మనుష్యులయందు, మాం = నన్నును, భ్రాజస్వన్తం = దీప్తిగలవానినిగాను, ఆయుష్మంతం = ఆయుర్దాయముగలవానినిగాను, వర్చస్వంతం = బలముగలవానినిగా ను, కురు = చేయుము, వాయోశ్చ = వాయుదేవునియొక్కయు, అపాంచ = నీటియొ

క్రియ, భ్రాజసే = దీప్తికొఱకు. త్వా = నిన్నుగూర్చి. జుహోమి = హోమము చేయుచున్నాను) (ఓసూర్యుఁడా; నీవు) సువర్విత్ = స్వర్గమును, తెలిసికొనినవాడవు, అసి= ఐతివి, సువః=(సువర్) స్వర్గము, మా= నన్నును, మాహాసీత్ = విడువక పోవుగాక, అహం= నేను, సువః=స్వర్గమును, మా హాసిషం=విడువను, సువః=స్వర్గము, మాం=నన్నును, మాహాసీత్ = ఎట్లయినను విడువక పోవుగాక.

,, మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్నిస్తేజో దధాతు మయి మేధాం మయి ప్రజాం మయీంద్ర ఇంద్రియం దధాతు మయి మేధాం మయి ప్రజాం మయి సూర్యో భ్రాజో దధాతు ॥

టీ॥ అగ్నిః=అగ్నిహోత్రుఁడు, మయి=నాయందు, మేధాం=ధారణశక్తిని, మయి= నాయందు, ప్రజాం=సంతానమును, మయి=నాయందు, తేజః=తేజస్సును, దధాతు=ఉంచు గాక, ఇంద్రః=ఇంద్రుఁడు, మయి=నాయందు, మేధాం= ధారణశక్తిని, మయి=నాయందు ప్రజాం=సంతానమును, మయి=నాయందు, ఇంద్రియం=బలసామర్థ్యవిశేషములను, దధాతు= ఉంచుగాక, సూర్యః=సూర్యుఁడు, మయి=నాయందు, మేధాం=ధారణశక్తిని, మయి=నా

యందు, ప్రజాం=సంతానమును, మయి=నాయందు, భ్రాజః=దీప్తిని, దధాతు=ఉంచుగాక.
(ఈ అనువాకమునందు, దీక్ష తపస్సు తేజస్సు ధారణ శక్తి బలము పొందలగునవి అగ్న్యాదిదేవతలవలనఁ బ్రార్థింపఁబడుచున్నవి, మీదచెప్పినదీక్షాదులు బ్రహ్మచర్యము చేయు వటువులకు ముఖ్యముగ నుండవలెనుగాన నీయనువాకముచే నుపనయనాదియందు విప్రోత్తములాశీర్వదింపుచున్నారనుట.)

వివాహమహదాశీర్వచనమ్.

ఆరణ్యకము 1 ప్రపాఠకము 27 అనువాకము.

14 యోవైతాం బ్రహ్మణో వేద । అమృతేనావృతాంపురీమ్ ।
తస్మై బ్రహ్మచ బ్రహ్మాచ । ఆయుః కీర్తిం ప్రజాందదుః ॥

టీ బ్రహ్మణః= సచ్చిదానందాత్మకమగు నద్వితీయపరబ్రహ్మసంబంధమైన, అమృతేన= పరమానందముచే, ఆవృతాం= వ్యాప్తమైనట్టి, తాంపురీం= ఆజీవచైతన్యమునకాధారమగు శరీరమును, యోవై= ఎవఁడు, వేద= తెలిసికొనుచున్నాఁడో, తస్మై= వానికొ

అకు, (బ్రహ్మన్-పరమాత్మయొక్క బ్రహ్మన = బ్రహ్మదేవుడును, (మఱియు సమస్తదేవతలును, ఆయుః = ఆయుర్దాయమును, కీర్తిం = కీర్తిని, ప్రజాం= సంతానమును, దదుః= ఇచ్చుచున్నారనుట.

బ్రాహ్మణము 1 కాండము 4 ప్రపాఠకము 4 అనువాకము.

15 భాగధేయేనైవైనం ప్రణయతి । బ్రాహ్మణ ఆర్షేయముద్ధరేత్ । బ్రాహ్మణో వై సర్వా దేవతాః । సర్వాభిరేవైనం దేవతాభిరుద్ధరతి ॥

టీ॥ (సాయంకాలమున గార్హపత్యాగ్ని హోత్రమునుండి యాహవనీయాగ్నిని గూర్చి యగ్ని ప్రణయనము చేయుటకు పూర్వము సూర్యుడస్తమించినేని యాహితాగ్నికి దోషమున్నది, కావున ఆలాసంభవించినచో (రాత్రిప్రణయించినపుడు) బంగారమును దర్భచేకట్టికట్టి (దానితో) తూర్పుభాగమునకు ప్రణయనము చేయవలయును, ఇట్లు జేసినచో) ఏనం= ఈయగ్నిని, భాగధేయేనైవ= భాగధేయము చేతనే, ప్రణయతి= తీసినవాడగుచున్నాడు, ఆర్షేయః=తనప్రవరమును తెలిసినట్టి, బ్రాహ్మణః= బ్రాహ్మణుడు, ఉద్ధరేత్ = మీదచెప్పినయగ్ని ప్రణయనమువిధిగా చేయవలయు, బ్రాహ్మణః= బ్రాహ్మ

ణుఁడు,సర్వాదేవతాః=సమస్తదేవతా స్వరూపుఁడుఁగదా! ఏవం=ఈయగ్నిని,సర్వాభిః=సమస్తమైన, దేవతాభిః=దేవతలచేతను, ఉద్ధరతి=ఉద్ధరించుచున్నారనుట, అనఁగా ప్రీణయనము చేయుచున్నారని తాత్పర్యము,

ఆరణ్యకము 2 ప్రపాఠకము 15 అనువాకము.

16 యావతీర్వై దేవతాస్తా స్సర్వా వేదవిది బ్రాహ్మణే వసన్తి తస్మాద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివే దివే నమస్కుర్యాన్నాశ్లీలం కీర్తయే దేతా ఏవ దేవతాః ప్రీణాతి ॥

టీ॥ యావతీర్వై దేవతాః= అగ్ని మొదలు విష్ణుపర్యంతము దేవతలెందఱు కలరో, తాస్సర్వాః = వారలందఱును, వేదవిది = వేదము దెలిసినట్టి, బ్రాహ్మణే = బ్రాహ్మణునియందు, వసంతి = ఉంటున్నారు, తస్మాత్ = అందువలన, వేదవిద్భ్యః = వేదము తెలిసిన, బ్రాహ్మణేభ్యః = బ్రాహ్మణులకొఱకు, దివే దివే = ప్రతిదినము, నమస్కుర్యాత్ = నమస్కరింపవలెను, అశ్లీలం = అట్టిమ్ముహోనుభావులసంబంధ

మగువగుభమును, నకీర్తయేత్ = పలుకకుండును, వాడికీర్తిసగ్రాహయుచేసినవాడు, ఏతా
ఏవదేవతాః = వారియందుండు, దేవతలను. ప్రీణాతి= సంతోషపెట్టుచున్నాడనుట.

సంహిత 5 కాండము 4 ప్రపాఠకము 12 అనువాకము.

17 పర్యాప్త్యా అనంతరాయాయ సర్వస్తోమో౽తిరాత్ర ఉత్తమమ
హర్భవతి సర్వస్యాప్త్యై సర్వస్యజిత్యై సర్వమేవ తేనా౽ప్నోతిసర్వం
జయతి ॥

టీ॥ (అశ్వమేధయాగమున గానముచేయబడునట్టి యజ్ఞావాశసామము) పర్యా
ప్త్యై= సంపూర్తికొఱకున్ను, అనంతరాయాయ = నిర్విఘ్నముకొఱకున్ను అగుచున్నది
సర్వస్తోమః = త్రివృత్తు, పంచదశము మొదలగు స్తోమములుగల, అతిరాత్రః= అతిరాత్ర
మనెడిక్రతువు, ఉత్తమమహర్భవతి = తుదిరోజున చేయదగినదగుచున్నది ఈసర్వస్తో
మము, సర్వస్యాప్త్యై=పొందుటకుపీలుగాని, సకలకామ్యప్రాప్తికొఱకును, సర్వస్యజిత్యై=
సకలశత్రువిజయముకొఱకును అగుచున్నది, తేన= ఆసర్వస్తోమముచేత, సర్వంసమస్తము

గుకామ్యమును, ఆహోతి=యజమానుడు పొందుచున్నాడు, సర్వంజయతి జయింపదగిన శత్రుమండలిని, జయించుచున్నాడనుట.

సంహిత 5 కాండము 7 ప్రపాఠకము 4 అనువాకము.

1౮ అగ్నేయశస్విన్ యశసేమమర్పయేంద్రావతీ మపచితీమిహావహ । అయంమూర్ధాపరమేష్ఠీ సువర్చాస్సమానానా ముత్తమశ్లోకోఽస్తు ॥

టీ। యశస్విన్ = అధికమగుకీర్తిగలిగినటువంటి, అగ్నే! ఓయగ్నిహోత్రుడా ! ఇమం = ఈయజమానుని, యశసా = కీర్తితో, అర్పయ = కలుపుము, ఇంద్రావతీం = ఇంద్రసౌభాగ్యమగు, అపచితీం = పూజను, ఇహ = ఇపుడు, ఆవహ = సంపాదింపుము, అయం= ఈయజమానుడు, సమానానాం= సభవారిలో మూర్ధా=నీయనుగ్రహమువలనశిరస్థానీయుడు, పరమేష్ఠీ = ఉత్తమమగు స్థానమునందుండువాడును, సువర్చాః = మంచికాంతిగలవాడును, ఉత్తమశ్లోకః = మంచికీర్తిగలవాడును, అస్తు = అగుగాక.

సంహిత 3 కాండము 2 ప్రపాఠకము 8 అనువాకము.

19 అస్మేదేవాసో వపుషేచికిత్సతయమాశిరా దంపతీవామమశ్నుతః॥ పుమాన్పుత్రో జాయతేవిందదేవస్త్వాధవిశ్వేఅరపావధతేగృహాః॥

టీ॥ దేవాసః = ఓదేవతలారా! అస్మై = యీమాయొక్క, వపుషే = శరీరముకొఱకు, చికిత్సత = రోగముగాని పాపముగాని లేకుండునట్లుచేయుఁడని భావము, ఆశిరా = పెరుగుచేతను, యం = ఎట్టి (రూపవిశేషమును) వామం = మనోహరమగు రూపవిశేషమును, దంపతీ = ఈయజమాన దంపతులు, అశ్నుతః = పొందుచున్నారో, (అట్లుమాశిరీముకొఱకు చికిత్సచేయుఁడని పూర్వమువకవ్వయము) (ఈమంత్రములు పఠించుచుయజ్ఞము, ఉపభృత్తు = అనుపాత్రసందుదశాతవిత్రితునుంచి, దానియందుయజమానదంపతులు పెరుగును విడచిపెట్టుదురు) మఱియు నీదంపతులకు, పుమాన్ పురుషలక్షణములచేపరిపూర్ణుఁడగు, పుత్రః = కుమారుఁడు, జాయతే = పుట్టుగాక, అట్లుజన్మింపఁబడు పుత్రుఁడు, అథ = పిదప, వసు = ధనమును, విందతే = పొందుగాక, మఱియు, గృహాః = ఇంటనున్న, విశ్వే = అందఱును, అరపాః = పాపములేనివారై, ఏధతే = వృద్ధినొందుగాక.

20 ఆశీర్దాయా దంపతీవామమశ్నుతా మరిష్టో రాయస్సచతాగ్ం సమోకసా। యఆసిచత్సందుగ్ధం కుంభ్యా సహేష్టేనయా మన్నమతింజహాతుసః ॥

టీ॥ ఆశీర్దాయా= లోగడచెప్పిన, వెలుగ గృహమునశిక్షించునట్టియు. దంపతీ=దంపతుల పొందునట్లుగాక, అరిష్టః=సుఖముగల, యజమా పొందుగాక, యః=ఏయజమానుఁడు, ఇష్టేనసహ తమైన, సోమునసహుఁడు, సందుగ్ధం=ప్రస్తుతవ కుంభ్యా=కడవతో, ఆసించత్=పోయుచువా అమతిం=దుర్బుద్ధిని- జహాతి=విడుచుచున్నాడు ...చున్నట్టియు, సమోకసా= ఒక్క ...మం=కల్యాణమును అశ్నుతాం= ...రాయః=ధనములను, సచతాం= ...తియం కృుద్ధై, యూమక్=సాంభూ ...దధిభావమునొందియున్న ఘృతమును, ..., (అట్టియజమానుఁడు)సః=వాఁడు

21 సర్పిగ్రీవీపీవత్యస్య జాయా సహజానిర్యస్సుముఖస్యమాన ఇంద్రా ...నః పుత్రా అకృశాసో అస్య। ...శిరగ్ం సహాకురిభ్యాదాత్ ॥

టీ॥ సహానాని=భాగ్యలో(గూడి యుండినట్టియు. సుశుభస్యమానః=మంచిగ జ్ఞానుఁ జేయఁగోరుచున్న, యః=ఏయజమానుఁడు, ఇంద్రాగ్ని=ఇంద్రునికొఱకు, శుంభ్రానికై, శిరః=శిరస్సును, అదాత్=ఇచ్చినాఁడో, అస్య=అట్టియీయజమానునియొక్క, కాయా=భాగ్య, కర్తిక్షీ=మృదువైన కంఠముగలదియు, వీః = బలసియున్నదియు, (అగుఁగాక.) అస్య=ఈయజమానునియొక్క, పుత్రాః=కుమారులు, వివానః=బలసినవారును, అకృశాసః = వ్యాధిమొదలగు కారణములచే సన్నగిలను కృషింపనివారును (అగుఁగాక.)

22 ఆశీర్మఊర్జ ముతసుప్రజా స్త్వమిషం దధాతు ద్రవిణగ్ం సవర్చసం సంజయన్ క్షేత్రాణి సహసాహమింద్ర కృణ్వానో అన్యాగ్ంఅధరాన్ సపత్నాన్ ॥

టీ॥ హేఇంద్ర=ఓయింద్రుఁడా! ఊర్జం=దక్షిణరాగి దేవోపభోగ్యముగు నన్నమును, ఉత=మఱియు, సుప్రజాస్త్వం=మంచిసంతానము కల్గి యుండుటయును. ఇషః=మనుష్యోపభోగ్యమగు నన్నమును, సవర్చసం=బలసహితమైన, ద్రవిణం=ధనమును, దధా

గు=నీవు శాకోటికిమ్ముగాక, మఱియు నీప్రసాదమువలన, క్షేత్రాణి= శత్రుక్షేత్రములను సంజయన్=జయించుచు, అన్యాన్ సపత్నాన్= మఱికొందరు శత్రువులను, అహం= నేను, సహసా=బలము చే, అధరాన్=నాయాజ్ఞకు లోబడినవారినిగా) కృణ్వానః=చేయుచున్న వాడను కాగలను, మే=నాయొక్క, ఆశీః=(ఇది) (ఇదినాప్రార్థనమని తాత్పర్యము)

సంహిత 5 కాండము 5 ప్రపాఠకము 9 అనువాకము.

23 వసవస్త్వారుద్రైః పురస్తాంత్పాంతు పితరస్త్వాయమరాజానః పితృభిర్దక్షిణతః పాంత్వాదిత్యాస్త్వా విశ్వైర్దేవైః పశ్చాత్పాంతుద్యుతానస్త్వామారుతో మరుద్భిరుత్తరతః పాతుదేవాస్త్వేంద్ర జ్యేష్ఠావరుణరాజానో ధస్తాచ్చోపరిష్టాచ్చపాంతు ॥

టీ॥ రుద్రైః=ఏకాదశరుద్రులతోగూడ, వసవః=అష్టవసువులున్ను, త్వా=నిన్ను, పురస్తాత్=తూర్పుభాగమున, పాంతు=రక్షించుదురుగాక, యమరాజానః = యముడు రాజు గాగల, పితరః=పితృదేవతలు, పితృభి =ఇతరమైన పితృగణముతోగూడ, త్వా=నిన్ను,

దక్షిణతః=దక్షిణదిక్కునందు, పాంతు=రక్షించుగాక, విశ్వైర్దేవైః = విశ్వేదేవులతో గూడ, ఆదిత్యాః=ద్వాదశాదిత్యులు, త్వా=నిన్ను, పశ్చాత్ = పశ్చిమదిక్కునందు, పాంతు=రక్షించుగాక, ద్యుతానః=మిక్కిలిప్రకాశించుచున్నట్టి, ద్యుతానుఁడను. మారుతః=మరుత్పతి, మరుద్భిః=ఇతరమరుద్గణములతోఁగూడ, త్వా=నిన్ను ఉత్తరతః = ఉత్తరదిక్కునందు, పాతు=రక్షించుగాక, ఇంద్రజ్యేష్ఠాః= ఇంద్రుఁడు మొదలగువారును, వరుణరాజానః=వరుణుఁడు రాజుగాఁగలవారును, అగు నీయుభయవిధములగు, దేవాః= దేవతలు, త్వా=నిన్ను, అధస్తాత్ =అధోభాగమునను, ఉపరిష్టాచ్చ= మీఁదిభాగమునను, పాంతు=రక్షింపుదురుగాక.

సంహిత 6 కాండము 1 ప్రపాఠకము 10 అనువాకము.

24 అక్రీతోస్య సోమస్యాన్నా సైన్య తేముష్మిన్ లోకే సోమగ్ం రక్షియుర్యదే తేభ్యస్స్య మక్రయణానను దిశతిక్రీతోస్య సోమో భవత్యే తేస్యాముష్మిన్ లోకే సోమగ్ం రక్షన్తి.

టీ॥ (స్వానుఁడు, భ్రాజుఁడు, అంఘారి, బంభారి, హస్తుఁడు, సుహస్తుఁడు, కృశానువు, ఈగంధర్వులు, సోమరక్షకులు, వీరికి, గోవు, బంగారము, ఎద్దు, వస్త్రము మొదలగువానిని సోమక్రయణము కొఱకిచ్చెదలయును. అట్లుగానిచో) అస్య= ఈయజమానునియొక్క, సోమః సోమరసము, అక్రీతః ఏవస్యాత్ = కొనబడనిదియగును, అస్య సోమం = వీనిసోమరసమును, ఏతే = ఈస్వానాదిగంధర్వులు, అముష్మిన్ లోకే= స్వర్గలోకమున, నరక్షేయుః= సంరక్షింపరు, ఏతేభ్యః = ఈగంధర్వులకొఱకు,సోమక్రయణాన్ = గోవుమొదలగువాటిని, యదనుదిశతి = ఇచ్చినయెడల, అస్యసోమః= వీనిసోమము, క్రీతః= కొనఁబడినది, భవతి = అగుచున్నది, ఏతే= ఈగంధర్వులు?అస్యసోమం= వీనిరసమును, అముష్మిన్ లోకే= స్వర్గలోకమున, రక్షన్తి= రక్షింపుచున్నారు,

సంహిత 3 కాండము 2 ప్రపాఠకము 10 అనువాకము.

25 గాసఇంద్రవాయూ మిత్రావరుణా వశ్వినావభిదాసతిభ్రా

తృవ్యడుత్సిపీతేశుభస్పతీ। ఇదమహంతమధరం పాతయామి యథేంద్రా
హాముత్తమశ్చేతయాని ॥

టీ। శుభస్పతీ = శుభకర్మను పాలించునటువంటి, హేఇంద్రవాయూ - ఇం
ద్రవాయువులారా! మిత్రావరుణా = మిత్రవరుణదేవులారా! అశ్వినా = ఓయశ్వినీదేవ
తలారా! యోభ్రాతృవ్యః = ఏశత్రువు, నః = మమ్ములను, అభిదాసతి = హింసింపుచు
న్నాడో, మఱియు ఉత్సిపీతే = మమ్ములనతిక్రమించి సోమపానము చేయుచున్నాడో,
తం = ఆశత్రువును, అహం = నేను, ఇదమధరంపాతయామి = ఇదుగో క్రిందుగాబడదోసి,
యుచున్నాను, హేఇంద్ర = ఓయింద్రుడా! యథా = ఎట్లు = అహం = నేను, ఉత్త
మః = శ్రేష్ఠుడనై, చేతయాని = ఇహపరలోకజ్ఞానము గలవాడను కాగలనో యట్లనుగ్ర
హింపుమనుట.

సంహిత 5 కాండము 6 ప్రపాఠకము 6 అనువాకము.

26 తస్మై తేసహస్రగ్ం సహస్రం పుత్రానవిందంత ప్రథతే

ప్రజయా౽శుభిస్తాం మాత్రామాప్నోతి యాం తేగచ్ఛన్ యఏవం విద్వాన్
నేతి [illegible] దిను తే ॥

టీ॥ తే = అట్నాకముని కుమారుడైన పరుడను మునివర్యుడును, ఈశిజునికు
కుడగు [illegible] తనయుడైనవీతహవ్యుడును పురుకుత్సుని
కుమారుడై [illegible], తతః = ఒకసంవత్సరము ధరింపదగిన పంచహవి
[illegible], సహస్రం = ఒకొ్క్క [illegible]
[illegible] = [illegible], అవిందంత = పొందిరిగాన, యః = ఎవడు
[illegible]. ఏతం అగ్నిం = ఈయగ్నిహోతృనిగూర్చి, చి
[illegible] (వాడు) తే = ఆఋషిపుత్రులు, యాం =
[illegible] ప్రమాణమును, అగచ్ఛన్ = పొందిరో
[illegible] పరిమాణమును, ఆప్నోతి = పొందుచున్నారమట.

స [illegible] కాండము 7 ప్రపాఠకము 14 అనువాకము.

27 ఇంద్రమానోరీరిషో మాపరాదాః । యేనస్సపత్నా అపతే

భవంత్విన్ద్రాగ్నిభ్యా మవబాధామహే తాన్ । వసవో రుద్రా ఆదిత్యా
ఉపరిస్పృశం మోగ్రంచేత్తార మధిరాజమక్రన్ । అర్వాంచమింద్రమ
ముతో హవామహే యో గోజిద్ధనజిదశ్వజిద్యః। ఇమంనో యజ్ఞం విహవే
జుషస్వాస్యకుర్మో హరివో మేదినంత్వా ॥

టీ॥ హే ఇంద్ర = ఓ యింద్రుడా! నః = మమ్ములను, మారీరిషః = హింసింపకుమా,
మాపరాదాః = తిరస్కరింపకుమా, నః = మాకు, యే = ఎవరు, సపత్నాః = శత్రువు
లో, తే = వారు, అపభవంతు = పరాయులగుదురుగాక, మఱియు, తాన్ = ఆశత్రువులను,
ఇంద్రాగ్నిభ్యాం = అనుగ్రహించిన యింద్రాగ్నులతో కలసి, అవబాధామహే = బాధిం
పదువ్వాము, వసువో రుద్రా ఆదిత్యాః = వసురుద్రాదిత్యదేవతలు, మా = నన్ను, ఉపరి
స్పృశం — స్వస్వర్గమును స్పృశించునట్టివానిగాను, ఉగ్రం = శత్రులకసాధ్యుడును
సమర్థునిగాను, చేత్తారం = జ్ఞానముగలవానిగాను, అధిరాజం = అందరికిని ప్రభువునుగాను,
అక్రన్ = చేయుదురుగాక. యః = ఏయింద్రుడు, గోజిత్ = పశులయొక్క, గోవులను జయించు=

నట్టివాఁడో, యః = ఏయింద్రుఁడు, ధనజిత్ - పరధనములను జయించునట్టివాఁడో, యః ఏయిందుఁ్రడు, అశ్వజిత్ = పరులయొక్క గుఱ్ఱములను, జయించునట్టివాఁడో, అట్టి దేవేంద్రుని, అర్వాంచం-మాకెదురుగ, అముతః-ఈయజ్ఞకారణము (మిమ)వలన, హావామహే-పిల్చుచున్నాము, హేహారివః- హారియను పేరుగల గుఱ్ఱములుగల్గిన యోయింద్రుఁడా! విహావే-అనేకులు, నినుబిల్చుచున్నను, నః-మాయొక్క, ఇమంయజ్ఞం - ఈయజ్ఞమును-జుషస్వ-సేవింపుము, మతిమ, త్వా-నిన్ను, అస్య- ఈయజమానునియొక్క, మేదినం, స్నేహముకలవానిగా, కుర్మః-చేయుచున్నామనుట.

సంహిత 4 కాండము 2 ప్రపాఠకము 3 అనువాకమ్.

28 పునస్త్వాదిత్యారుద్రావసవస్సమింధతాం పునర్బ్రహ్మాణోవ

సునీథయజ్ఞైః। ఘృతేనత్వంతనువోవర్ధయస్వ సత్యాస్సంతుయజమాన

స్యకామా

టీ॥ ద్రావిణోదః = ధనప్రాప్తికి కారణుడవగు, అగ్నే = అగ్నిదేవుడా, త్వా = నిన్ను, ఆదిత్యాః-ద్వాదశాదిత్యులును, రుద్రాః-ఏకాదశరుద్రులును, వసవః-అష్టవసువులును, బ్రహ్మాణః-ఋత్విజులును యజ్ఞైః-సాధనభూతములగు యజ్ఞములచేత, వృధః-వృద్ధినొందింతురుగాక యనియర్థము. సమింధతాం=అనగా నుపశాంతినొందిన నిన్ను వృద్ధినొందింతురుగాక యనియ ర్థము. త్వం-నీవు, ఘృతేన-అజ్యముచే తృప్తిబొందినవాడవై, తనువః-మా శరీరములను, వర్ధయస్వ-వృద్ధినొందింపుము, నీవు సంతుష్టినొందినచో, యజమానస్య- యజమానునియొక్క, కామాః-కోరికలు, సత్యాః-సత్యములైనవి, సంతు-అగుగాక, నీయనుగ్రహమువలన యజమానుని కోర్కెలు సిద్ధింపుగాకయని ముఖ్యాభిప్రాయము.

సంహిత 2 కాండము 6 ప్రపాఠకము. 1అనువాకమ్.

(పితా వై ప్రయాజాః ప్రజానూయాజా యత్ప్రయాజా నిష్ట్వా హవీగ్ం ష్యభిఘారయతి పితైవ తత్పుత్రేణ సాధారణమ్.

29 కురుతే స్మాదాహుర్యశ్చైవం వేద యశ్చన కథా పుత్రస్య

కేవలంకథా సాధారణం పితురిత్యస్కన్న మేవ తద్యత్ప్రియాజేష్వేష్టేషు స్కందతి గాయత్ర్యైవ తేనగర్భం ధత్తేసాప్రజాం పశూన్ యజమానా యప్రజనయతి ॥

టీక॥ ఆశీర్వచన సమయములయందు చాలాపండితులు దీనిని "కురుతే తస్మా" త్తని ప్రారంభింపుచుందురు, అందువలన వాక్యసమన్వయము కానందున "పితావైప్రయాజాః" అను పూర్వవాక్యము నుదహరించి టీకవ్రాయ [illegible]

టీ॥ పితావైప్రయాజాః = యాగములందు పూర్వము [illegible] ప్రయాజ హోమములు, పితృస్థానీయములు (తండ్రివంటివి) ప్రజానూయాజాః = తుదను హోమము చేయఁబడుచున్న అనూయాజలు, పుత్రస్థానీయములు (పుత్రసమానములు,) యత్ప్రియాజా నిష్ట్వాహవీగ్ంష్యభిఘారయతి= ఎందువలన ప్రయాజహోమముఁజేసి అనూయాజహోమా ర్థము "ఉపభృత్" అనుపాత్రమునందు సంగ్రహించినపురోడాశము మొదలగునావిస్సుల నుగూడప్రయాజశేషమగు నాజ్యముచే నభిఘారణముచేయుచున్నాడో అందువలన పితై వతత్సత్రేణ సాధారణం కురుతే = పితృస్థానీయములగు ప్రియాజలయొక్క మిగిలిన

యాజ్యము, పుత్రస్థానీయములగు అనూయాజలకుఁగూడ నుపయోగింపఁబడు చున్నదని భావము, తస్మాత్ = అందువలన యస్త్వైవం వేద=ఎవ్వడు వేదముఁజగిని ప్రయాజానూయాజల వృత్తాంతమునిట్లు దెలిసికొనునో, యశ్చన= ఎవడట్లుగాక దెలిసికొనకయుండునో, ఈ రెండువిధంబులగు, జనులయొక్క సభలోనుపవిష్టులయిన యనభిజ్ఞులు, కథా-ఏకారణముచేత, పుత్రస్య - కుమారునియొక్క, ధనము కేవలం - ఒక్కయా కుమారునకే హక్కు కలదియైనది? పితుః-తండ్రియొక్క ధనము, కథా-ఏకారణముచేత, సాధారణం-ఆతండ్రికిని కుమారులకును హక్కు కలదియైనది? ఇతి-ఇట్లు ఆహుః-పలుక్రుచున్నారు(ప్రశ్నించుచున్నారు.) ఇచ్చటప్రాజ్ఞులు ప్రయాజానూయాజ దృష్టాంతమును చెప్పవలయును. పితృపుత్రస్థానీయములగు ప్రయాజానూజలలో పితృస్థానీయములగు ప్రయాజల కేసాజ్యముచే ననూజహవిస్సుల నభిఘారించుటచేతను పితృధనము సాధారణమనియు అనూయాజ కేసాజ్యముచే ప్రయాజహవిస్సులకు అభిఘారణమునపేక్షితముగాన పుత్రద్రవ్యము పుత్రునిదే యగుననియు నీప్రకారము మీదిప్రశ్నమున కుత్తరముచెప్పఁదగినదని తాత్పర్యము. ప్రయాశేషు=ప్రయాజవిధులు ఇష్టేషు - జరుపబడినపిదప, యత్స్యందతి- శేషహవిస్సులయందే, యభిఘారణము బో అకాజ్యము విసువఁబను నో, యది

అస్మిన్నస్మిన్ మేధ-వాళవము లేనిదియే, యగును. తేన- ఆ కారణముచేతను, గాయత్రీ-
గాయత్రి ర్వా గర్భం-గర్భమును, ధత్తే- ధరించుచున్నది అనగా స్తోతుర గాయత్రిలో
పంచాక్షర రూపమగు ప్రయాజవిధియు - నక్షత్రియారూపమగు సమాయాజ విధియు
నను రెండువిశేషములుగలవు. అందుమధ్యభాగమున నే యభిఘారము విధింపబడినదో.
యాయభిఘారమునే గాయత్రి తవయుదరమున గర్భరూపముగ ధరించుచున్నది. అని
యభిప్రాయము సా-ఆగాయత్రి యజమానాయ-యజమానునికొఱకు,ప్రజాం-సంతానము
ను. పశూన్-పశువులను, ప్రజనయతి-పుట్టించుచున్నది.

సంహిత 6 కాండము 5 ప్రపాఠకము 8 అనువాకము.

30 నేష్టః పత్నీముదానయేత్యాహాగ్నీ దేవ నేష్టరి కేశో దధా
తి నేష్టా పత్నీ యాముద్గాత్రా సంఖ్యాపయతి ప్రజాపతిర్వా ఏష యదు
ద్గాతా ప్రజానాం ప్రజననాయాప ఉపప్రవర్తయతి రేత ఏవ తత్సించ
త్యూరుణోపప్రవర్తయ త్యూరుణాహి రేతస్సిచ్యతే నగ్నంకృత్యో [illegible]

ముప్రవర్తయతి యదాపీంనగ్నదో దుర్భవత్యశమిథునీ భవతోగ
కేతస్మిచ్యతే ధ్రువజాః ప్రజాయన్తే ॥

టీ॥ (అగ్నీధ్రుఁడు నేష్ట ఉద్గాత అనునీనామంబులు ఋత్విజులలో గొందరి కుండును వీరిపై త్రివాక్యము లిందు చెప్పఁబడినవి. పైత్రివచనంగా నధ్వర్యుండితర ఋత్విజులకుఁ జెప్పఁబోవు కార్య విభాగమనఁబడును.)

(మఱియు నోయగ్నీధ్రుఁడా! నేష్టయొద్దగూరుచుండు మనియు) నేష్టః- నేష్టయను, ఋత్విజుఁడా? నీవు,పత్నీం-యజమానుని భార్యను, ఉదానయ -లేవనెత్తితీసికొని రమ్ము. ఇత్యాహ - అనిపల్కుచున్నాడు. ఇందువలన అగ్నిత్-అగ్నీధ్రుడు, నేష్టత్వేవ-నేష్టయుండే, కేతః-కేతస్సును. దధాతి- ఉంచుచున్నాడు. నేష్టా - నేష్టయను వాఁడు, పత్నియాం-భార్యయందు కేతస్సునుంచుచున్నాడు.

(కేతస్సిద్ధమైనట ప్రజోత్పత్తి సాధనగు సామర్థ్యమును చెప్పును) ఉద్గాత్రాసం ఖ్యాపతి = పిదప నేష్టయొక్క వాక్యపరికా ముద్గాత భార్యను చూచుచున్నాడు,ప్రజానాం = ప్రజలయొక్క, ప్రజననాయ = పుట్టుటకొఱకు, ఉద్గాతా = ఉద్గాతః ప్ర

జాపతిర్వాధీయః= బ్రహ్మసమానుడు (అనిభావము) అపః=పన్నేజనీజలమును ఉపస్థ
శేర్తి=భార్యతనస్ప్రవ్యాప్రదేశమునందుంచుచున్నది, రేతఏవతస్మిన్నంచతి— (అట్లుచేయుట)
రేతస్సేకమువంటి దగునని తాత్పర్యము, ఊరుణోపప్రవర్తయతి = మీదజెప్పిన పన్నెజ
నీజలమును భార్య తనయూరు ప్రదేశ (తొడలు) మునను౦చుచున్నది, ఊరుణా = ఊరు
ప్రదేశసామర్థ్యముతోడనే, రేతః= రేతస్సు, సిచ్యతేహి= లోకమున విడువఁబడుచున్న
దనిభావము, ఊరుం=ఊరుప్రదేశమును, నగ్నంకృత్వా= వస్త్రవిహీనముగాజేసి ప్రవర్త
యత్యేష = భార్యప్రవర్తింపుచున్నది (ఉంటున్నదని తాత్పర్యము) యదాహి=ఎప్పుడై
తే, ఊరుః=ఊరుప్రదేశము, నగ్నః=వస్త్రము లేనిది) భవతి=అగుచున్నదో, అథ = అటు
పిమ్మట, మిథునీభవతః=సంయోగము నొందుచున్నారు, అథ=పిదప, రేతః= రేతస్సు, సిచ్య
తే=విడువఁబడుచున్నదనిభావము, అథ=అటుపైని, ప్రజాః=ప్రజలు, (బిడ్డలు) ప్రజా
యంతే=పుట్టుచున్నారు.

(ఈశ్రుతిచే గర్భాధాన సమయమున నాశీర్వదింపుచున్నారనుట)

ఈఆంధ్రదేశమందుండు వేదశాస్త్రప్రవీణతగల మహానుభావులందఱు వారివారి
సామర్థ్యమునను సరించి ప్రకృతకాలోచితములను జూచియే ముందుగా ఆశీర్వచనమంత్ర

భాగములందుగల ముఖ్యమగు మంత్రములనుచ్చరించుచు పిమ్మట క్రమం, ఘన, జటా, మొదలగు వానితో శ్రేయస్కరమైన వాక్యములను చేర్చి ఆశీర్వచనము పూర్తిచేయుచున్నారని తాత్పర్యము.

అథ బ్రాహ్మణమ్.

బ్రాహ్మణము 3 కాండము 8 ప్రపాఠకము 1 అనువాకము.

31 సాంగ్రహణ్యేష్ట్యా యజతే । ఇమాం జనతాగ్ం సంగృహ్ణానీతి । ద్వాదశారత్నీ రశనా భవతి । ద్వాదశమాసాస్సంవత్సరః। సంవత్సరమేవావరుంధే। మౌంజీ భవతి ఊర్గ్వై ముంజాః। ఊర్జమేవావరుంధే। చిత్రానక్షత్రం భవతి। చిత్రం వా ఏతత్కర్మ। యదశ్వమేధస్సమృద్ధ్యై ॥

టీక॥ ఇమాం=ఈ కనబడుచున్న, జనతాం=జనసమూహమును, సంగృహ్ణానీతి=సంగ్రహించి, స్వాధీనము చేసికొందునని యభిప్రాయము గలవాడు, సాంగ్రహణ్యేష్ట్యా=

సాంగ్రహణీష్టిచే, యజతే=యాగముచేయఁగలవాఁడు, తానుకోరినసమస్తకార్యములుదీనిచే
సిద్ధింపవలెనో యదిసాంగ్రహణీష్టియని చెప్పఁబడును, రశనా=గుఱ్ఱమునుకట్టుట కుపయుక్త
మగు త్రాడు, ద్వాదశారత్నీ= ఇరువదినాలుగంగుళములుగల పరిమాణము నరత్నియను
సంజ్ఞ, (మూర, అనవచ్చును) (అట్టిత్రాడు) పన్నెండు మూరలు పొడవుగలది, భవతి=
అగుచున్నది, సంవత్సరః=సంవత్సరము, ద్వాదశమాసాః=పన్నెండుమాసములు, అనఁగా
పన్నెండుమాసములు లోకసంవత్సరమని భావము) అట్టిసంఖ్యాసామాన్యముచే, సంవత్సర
మేవ=సంవత్సరమునే అవరుంధే=పొందుచున్నాఁడు, మౌంజీభవతి = విూదచెప్పిన త్రాడు
ముంజయనుగడ్డిచే నిర్మింపఁబడినదగుచున్నది, ఊర్గ్వైముంజాః = ముంజగడ్డి, బలస్వరూ
పము, ఊర్జమేవ=అందుచేబలమునే, అవరుంధే=పొందుచున్నాఁడు, చిత్రానక్షత్రంభవతి=
అశ్వమేధయాగముప్రారంభించు సమయమున చిత్రయనునక్షత్రము (ఉండవలసినది) అ
గుచున్నది, యదశ్వమేధః= అశ్వమేధయాగమేదికలదో, ఏతత్కర్మ= ఈకర్మ (ఈఅశ్వ
మేధము) చిత్రంవై = చిత్రమైనది. సమృద్ధ్యై = సుటియు కార్యసంపూర్తికొఱకునగుచు
న్నదనుట.

బ్రాహ్మణము 3 కాండము 8 ప్రపాఠకము 5 అనువాకము.

32 బహుగ్వై బహ్వశ్వాయై బహ్వజావికాయై బహువ్రీహియవాయై బహుమాషతిలాయై । బహుహిరణ్యాయై బహుహస్తికాయై । బహుదాసపూరుషాయై రయిమత్యై పుష్టిమత్యై । బహురాయస్పోషాయై రాజాస్తు ॥

టీ॥ బహుగ్వై = అనేకగోవులు గలిగియున్నట్టియు, బహ్వశ్వాయై = అనేకగుఱ్ఱములు గలిగియున్నట్టియు, బహ్వజావికాయై = అనేకములైన మేకలు, గొఱ్ఱెలును గల్గినట్టియు, బహువ్రీహియవాయై = ఇచ్చట వ్రీహియవ, శబ్దములు ధాన్యవిశేషవాచకము, అనేకధాన్యములు గలిగినట్టియు, బహుమాషతిలాయై = అనేకమైన మినుములు, నువ్వులు గల్గియున్నట్టియు, బహుహిరణ్యాయై = అనేకసువర్ణము గలిగియున్నట్టియు, బహుహస్తికాయై = విశేషముగ ఏనుగులు గలిగినట్టియు, బహుదాసపూరుషాయై = అనేకమయిన దాసవర్గము కలిగియున్నట్టియు, రయిమత్యై = అపరిమితధనయుక్తమై యున్న

ట్టియూ, పుష్టిమత్యై = శరీరపుష్టికల్గినట్టియూ, బహూనాముప్సోషాయై = అనేకమయినసు వర్ణమణిముక్తాది ధనసమృద్ధికలిగియున్నట్టియూ, ప్రజలకు అనగా పైన చెప్పిన లక్ష్మీసమృద్ధిగల ప్రజలకు ఈయజమానుఁడధిపతి (రాజా) అస్తు = అగుగాక.

బ్రాహ్మణము 2 కాండము 1 ప్రపాఠకము 8 అనువాకము.

38 ఐన్ద్రాగ్నముపసాదితం । సర్వాభ్యో వా ఏష దేవతాభ్యో జుహోతి । యోగ్నిహోత్రం జుహోతి । యథాఖలు వై ధేనుం తీర్థే తర్పయతి । ఏవమగ్నిహోత్రీ యజమానం తర్పయతి। తృప్యతి ప్రజయా పశుభిః । ప్రసువర్గం లోకం జానాతి। పశ్యతి పుత్రం। పశ్యతి పౌత్రం ప్రప్రజయా పశుభిర్మిథునైర్జాయతే। యస్యైవం విదుషోగ్నిహోత్రం జుహ్వతి। య ఉ చైనదేవం వేద ॥

టీ॥ హోమముచేయుఁడగిన పాలు సర్వదేవతా ప్రీతికొఱకైన యనివాటియొక్కస్తోత్రము చెప్పుచున్నారు, యేపాలు కుడుమటను [illegible] నుండగా నప్పుడా పాలు

వాయుదేవునకు ప్రియమైనవి పిలికున్న పాలు అశ్వినీ దేవతలకు ప్రియమైనవి, పితికినవి మిత్ర
దేవునికి ప్రియము ఇట్లు క్రమముగ ఉపపాదితః= ఆహవనీయాగ్ని సమీపమున నుంచబడి
నది, ఐన్ద్రాగ్నం=ఇంద్రాగ్నులకు ప్రియమైనది, యః=ఎవ్వడు, అగ్నిహోత్రి జుహో
తి=సకలదేవతా ప్రియమగు క్షీరద్రవ్యము నగ్నియందు హోమము చేయునో, ఏషః=
వీడు, సర్వాభ్యః=సమస్తమైన, దేవతాభ్యః= దేవతలకొఱకు, జుహోతి = హోమము
చేయుచున్నాడు, యథాఖలం=ఏప్రకారముగా, ధేనుః= పాలిచ్చునట్టి గోవును, తీర్థే=
తనకు సుఖకరమైన స్థానమందు (నిలపి) తర్పయతి మంచిగడ్డినీరు మొదలగువాని
నిచ్చి తృప్తినొందించుచున్నాడో, ఏవం = ఈ రీతిగ, అగ్నిహోత్రీ=
అగ్నిహోత్రము, (అగ్నిహోత్రవిధుల కుపచరించు ధేనువుగాని) యజమా
నం= యజమానుని, తర్పయతి= తృప్తినొందించుచున్నది, యజమానుడుకూడ, ప్రజయా=
సంతానముచేతను, పశుభిః = పశువులచేతను, తృప్యతి = తృప్తినొందుచున్నాడు, సువ
ర్గంలోకం = స్వర్గలోకమును, ప్రజానాతి = తప్పక తెలిసికొనుచున్నాడు పుత్రం = కు
మారుని, పౌత్రం = మనుమలనుగూడ, పశ్యతి= తనజీవితకాలములో చూచుచున్నా
డు, ఏవం = ఈరీతిగా, విదుషః = అగ్నిహోత్రమహిమ నెఱింగినట్టి, యస్య = ఏయజమా

మనిమొకః, అగ్నిహోత్రం = అగ్నిహోత్రమును, జుహ్వతి = అధ్వర్యులు మొదలగువారు హోమముచేయుచున్నారో, ఏవం = ఈచెప్పినరీతిగా, ఏనత్ = ఈచరిత్రము, యఃచ = ఎవడయిన, వేద = తెలిసికొనుచున్నాడో వారికుపుడును, మిథునైః=మిథునరూపములైన, ప్రజయా = పుత్రాదిగులచేతను, పశుభిః = పశువులచేతను, ప్రజాయతే = పవృద్ధిగలవారగు చున్నారని తాత్పర్యము.

నిరుక్తములు.

నారాయణము 10 అనువాకము (మూలం)

34 చత్వారిశృంగాత్రయో అస్యపాదాద్వేశీర్షే సప్తహస్తాసోఅస్య। త్రిధాబద్ధో వృషభోరోరవీతిమహోదేవో మర్త్యాగ్ంఆవివేశ॥

(నిరుక్తశాస్త్రము ఉత్తరషట్కము 7 అధ్యాయము 6 ఖుక్.)

చత్వారిశృంగేతి వేదావాఏత ఉక్తాస్త్రయో అస్యపాదా ఇతిసవనాని త్రీణిద్వేశీర్షే ప్రాయణీయో దయనీయౌసప్తహస్తాస స్సప్తఛం

ఆశీర్వచనమంత్రార్థము.

దాంసి త్రిధా బద్ధస్త్రిధా ఋగ్వో మంత్రబ్రాహ్మణ కల్పైర్వృషభో రోరవీతి
రోరణమస్య సవనక్రమేణ ఋగ్భిర్యజుర్భిస్సామభిర్యదేనమృగ్భిశ్శంసన్తి
యజుర్భిర్యజంతి సామభిస్స్తువంతి మహాదేవ ఇత్యేష హి మహాన్ దేవో
యద్యజ్ఞో మర్త్యాం ఆవివేశేత్యేష హి మనుష్యానావిశతి యజనాయ తత్ర
సైష్యపాప రాభవతి తతస్తోత్ర రాభ్యాయ సేశుభవచనాయ ।

టీ॥ అస్య=ఈపరిణవస్వరూపుండైన పరమాత్మకు, చత్వారి= అకారము ఉకార
ము మకారము నాదము అనునాలుగున్ను, శృంగాః=కొమ్ములు, త్రియః=విశ్వ, తైజస
ప్రాజ్ఞులను మగ్గురున్ను, (విరాట్ హిరణ్యగర్భ= అవ్యాకృతములు) పాదాః=పాదము
లా (విశ్వతైజసప్రాజ్ఞులనగా, జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థల కభిమానియగు జీవుని
నామాంతరములు) ద్వే=చిత్తు అచిత్తు అను రెంటును, (శక్తులు) శీర్షే=శిరస్సులు, అస్య=
ఈతనికి, సప్త=భూలోకము మొదలగు యేడులోకములున్ను, హస్తాసః = చేతులు,
వృషభః=ప్రణవస్వరూపియైన, ఈతండు త్రిధా= అకారోకారమకారములయందు, విశ్వ
తైజసప్రాజ్ఞులచే మూడువిధములుగా, బద్ధః=కట్టబడినవాడై, రోరవీతి = తేజోరూప

ఆశీర్వచనమంత్రార్థ

మును మిక్కిలి ప్రతిపాదింపుచున్నాను మతియు, మహాన్ దేవః = ఈగొప్పదేవుఁడు,
మర్త్యాన్ = మనుష్యదేహములను, ఆవివేశ=అంతటను ప్రవేశించినవాఁడు.
(ఈయర్థము మూలమునకు సరిపడియుండువనుట.)

నిరుక్తమందుకు సరియగు రెండవయర్థము వ్రాయుచున్నాఁడను ఎట్లనిన.

అస్య = యజ్ఞరూపుఁడగు నీయగ్నిదేవునికి, చత్వారి = ఋక్ యజుర్ సామ అథర్వణ
ములను నాలుగు వేదములును, శృంగా = కొమ్ములు, త్రయః = ప్రాతస్సవన మాధ్యందినసా
యంకాలను మూఁడు సవనములును, పాదాః = పాదములు, ద్వే = ప్రాయణీయము, ఉ
దయనీయము, అనునీరెండును, (ఇవి యజ్ఞములందు మొదటను, తుదను, చేయవలసినవి)
శీర్షే = శిరస్సులు, అస్య = ఈతనికి, సప్త = గాయత్రి ఉష్ణిక్, అనుష్టుప్ బృహతీ
పంక్తి త్రిష్టుప్ జగతి అనునేడు ఛందస్సులును, హస్తాసః = చేతులు, మతియు వృష
భః = కోర్కెలను వర్షించునట్టి, యీతఁడు త్రిధా = మంత్రము, బ్రాహ్మణము, కల్ప
ము, అనుమూఁడు విధములుగా, బద్ధః = కట్టఁబడినవాఁడై, రోరవీతి = ఋత్విజులద్వా
రా స్తుతిరూపముగు ధ్వనిచేయుచున్నాఁడు, ఈమహాన్ దేవః = గొప్పదేవుఁడు మర్త్యా[illegible]

ఆశీర్వచనమంత్రార్థము.

విశేశ = మనుష్యులందు ప్రవేశించి తద్వారాసర్వాంతర్యామియని మహాపెద్దలు తెలిసి కొనిరనుట.

నారాయణము 10 అనువాకము (మూలం)

35 హగ్ం సశ్శుచిషద్వసురం తరిక్షసద్ధోతా వేదిష దతిథిర్దురో ణసత్ । నృషద్వరసదృతసద్వ్యోమసదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥ (నిరుక్తం ఉత్తరషట్కము 8 అధ్యాయము 28 ఋక్) హంస ఇతిహా: సాసూర్యరశ్మయః పరమాత్మా పరంజ్యోతిః పృథివీవ్యాప్తేతి వ్యాప్తం సర్వం వ్యాప్తం వననకర్మణానభ్యాసేనాదిత్యమండ ప్రవేశేతిత్య యతీతి కొత్యయతీతి హంస యంత్యయతీతి హంసాః పరమహం సాఃపరమాత్మా సూర్యరస్మిభిః ప్రభూతగభీరవసతీతి త్రిభిర్వసతీతి వార శ్శిర్వసతీతి వావహ్నిర్వసతీతివా, సువర్ణకేతాః పూషాగర్భారి భీతిరిక్షం

తావసకుటిలానిరుటంతారిభఃతాంతరిక్షూచ రత్నధాంతరిక్షూచరదితిదివి భువిగమనంవాసుభానుస్సుప్రభూతోహోతాదిత్య స్యగతాభవంత్య తి ధిద్దురోణ సత్సర్వేదురోణ సద్ధ్రివం సర్వేరసావికర్ష యతి రశ్మిర్వికర్ష యతి వహ్నిర్వికర్ష యతివననం భవత్యశ్వగోజా అద్రిగోజా ధరిత్రిగో జా స్సర్వేగోజాఋతజాబహుళర్బ్రాభవంతి నిగమోనిగమద్యతి భవ త్యప్రషే నిర్వచనాయత స్యైవహతరాభవ్యతి తస్యోత్తరాభూయసే శుభ వచనాయ ॥

టీ॥ హంసః=ఎల్లప్పుడు నడుచుచున్న సూర్యుఁడు, శుచిషత్= వెలుగుచున్న మండలమందున్నవాఁడు, వసుః=అతిదేవాయుస్వరూపియై, అంతరిక్షసత్=అంతరిక్షమున నుండువాఁడు, హోతా=ఆహావనీయాద్యగ్నిహోత్రస్వరూపుఁడై, వేదిషత్ = వేదికల (కుండములు) యందుండువాఁడు, అతిథిః=అమావాస్య, ద్వాదశి మొదలగు తిథివిశేషము లనపేక్షింపక కేవల భోజనార్థముగా తినఁగువాఁడతిథి, అయతిథిస్వరూపుఁడై, దురోణ

షత్ = ఇతరుల గృహములయందుండువాడు, నృషత్ = మనుష్యులయందు జీవరూపముగా నుండువాడు, వరసత్ = క్షేత్రములగు కాశీరామేశ్వరాది పుణ్యస్థలములయందు పూజింపందగిన రూపముతోనుండువాడు, ఋతసత్ = సత్యము నందుండువాడును, వ్యోమసత్ = ఆకాశమునందు, నక్షత్రములు, గ్రహములు, మొదలగువాని రూపముగ నుండువాడును. అబ్జాః = నదీసముద్రోదకములవలన శంఖములు మకరములు పద్మములు మొదలగురూపముగ పుట్టుచున్నవాడును, గోజాః = పాలు నెయ్యి మొదలగువాని రూపముగ గోవులవలన పుట్టుచున్నవాడును, ఋతజాః = సత్యమునెల్లపుడు పల్కుచున్నందున వచ్చుకీర్తిరూపముగ సత్యజాతుడును, అద్రిజాః = పర్వతమువలన చెట్లు మొదలగువాని రూపముగ పుట్టుచున్నవాడు, (ఈ రెండింటియు కార్యస్వరూపమేయనియభేదము) ఋతం = పైజెప్పిన జగత్స్వరూపము సత్యము బృహత్ = మహిమ (అజ్ఞానులకు జగద్రూపముగను) (జ్ఞానులకు పరబ్రహ్మరూపముగను) భాసమానమగుచున్న నిత్యమగు సత్యపదార్థమని భావము.

బ్రాహ్మణము 1 కాండము 3 ప్రపాఠకము 6 అనువాకము.

36 శతమానంభవతి। శతాయుః పురుషశ్శతేంద్రియః। ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి ॥

టీ॥ (శ్రౌతస్మార్తక్రియలలోను దక్షిణాదిరూపముగ నుపయోగింపఁబడు బంగారము) శతమానం = మానమనఁగా పణములో నియవదవభాగము, అనఁగా నైదుపణములపరిమితిగలది, భవతి = అగుచున్నది, పురుషః = పురుషుఁడు, శతాయుః = నూరేండ్లుజీవితకాలముగలవాఁడు, శతేంద్రియః = నూఱింద్రియములునుగలవాఁడు అనఁగాజ్ఞానకర్మేంద్రియములు చేరమొత్తం పదియగును, వీనిలో నేత్రము మొదలగు నొక్కొక్క యింద్రియమునకు దశానాడులయందు వృత్తిభేదమువలన శతేంద్రియత్వము సిద్ధించును, నివినూఱుమానముల (అయిదుపణములు) పరిమితిగల బంగారమునిచ్చినందువలన, ఆయుషి = శతసంవత్సరాయుర్దాయమునందును, ఇంద్రియే = ఇంద్రియసంఘమందును, ప్రతితిష్ఠత్యేవ = తప్పకప్రతిష్ఠనొందియుంటున్నాఁడు, అనఁగా అవయవపటుత్వముతోఁగూడ నూఱేండ్లు జీవించవచ్చునని తెలుపుచున్నది గ్రంథముసమాప్తము.

విజ్ఞప్తి.

ఆశీర్వచనమంత్రార్థము నెఱుంగక చేయు ఆశీర్వచనము వ్యర్థమని పెద్దలు చెప్పెదరు. కనుక ముందుగా మంత్రార్థము తెలిసికొని పిమ్మట ఆశీర్వచనము చేయుట శ్రేయస్కరమైన పనియని చదువరులే తెలిసికొనఁగలరు కొందరు నామిత్రులలో ఈగ్రంథమును ముద్రింపుడని యిదివరలో కోరుటచే ఈగ్రంథము ముద్రింపించి ప్రకటించుటకు నావద్ద ద్రవ్యసహాయము లేనందున సుప్రసిద్ధులును బహుగ్రంథములను ప్రకటించుచుండు మచిలీపట్టణ నివాసులగు బ్రి॥ చల్లా లక్ష్మీనృసింహశాస్త్రి గారికి ఈగ్రంథమును బంపించివేసితిని. పిమ్మట వారున్ను వారిస్వకీయ, ముద్రాక్షరశాలయందు వెంటనే ముద్రింపించి ప్రకటించినందున నాకోరిమను సార్థకము చేసినవారైరి. ఈగ్రంథమును కలయువారందఱు మచిలీపట్టణము నందుండు ఆర్యానంద ప్రెస్ వారికి వి,పి, టపాలో గ్రంథమును తెప్పించుకొనఁగలరు.

ఇట్లు విన్నవించు,

పారనంది సర్వేశ్వరశాస్త్రి.

10583